dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 08 గురువారం, అక్టోబర్ 2026




# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 'పారమిత' విద్యార్థుల ఎంపిక

**- విజేతలను అభినందించిన పారమిత యాజమాన్యం**

**కరీంనగర్ డీసీ**

తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల వేదికగా జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పారమిత విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బాలుర అండర్-17 విభాగంలో 10వ తరగతికి చెందిన ఎ. శష్విత్ రెడ్డి (81 కేజీల విభాగం), వి. కుషాల్ (90ం కేజీల విభాగం) మొదటి స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు త్వరలో హన్మకొండలో జరగబోయే రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన,



అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, కె. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో హెచ్ఎం గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రాజు, గోలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఈవీఎం గోదాం తనిఖీ

**కరీంనగర్ డీసీ**

జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) డి. శ్రీనివాస్ రెడ్డి రాజ కీయ పార్టీ ప్రతి నిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ )డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్టు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



ప్రతినిధి మడుపు మోహన్ , బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాశీపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిది మడుపు మోహన్ని, పి యం పార్టీ ప్రతినిధి మిలకూరి వాసుదేవారెడ్డ్ , టి దీ పి ఎరబెల్లి రవీందర్ ఎంఐఎం పార్టీ ప్రతినిది మజిత్ హుస్సేన్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# వెలిచాలలో మూడో రోజూ కోలాట శిక్షణ



**రామడుగు డీసీ**

రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలో కోలాట శిక్షణ కార్యక్రమం బుధవారం మూడో రోజు కొనసాగింది. ఈ కార్య క్రమానికి మహిళలు, బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 08 గురువారం, అక్టోబర్ 2026






# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎస్వీజేసీ విద్యార్థుల ఎంపిక

**- ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందించిన యాజమాన్యం**

**కరీంనగర్:**

వివిధ రకాల క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు కరీంనగర్‌లోని ఎస్వీజేసీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. హ్యాండ్‌బాల్ విభాగంలో బి. వర్షిణి, బేస్‌బాల్ విభాగంలో మేఘన, బాస్కెట్‌బాల్ విభాగంలో సాయిదీప్షికలతో పాటు జె. శ్రీవాణి, టి. మంజూష ఎంపికవ్వగా.. అండర్-19 విభాగంలో ఎల్. సాయికీర్తన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు ఎస్. వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలతో పాటు ప్రిన్సిపాల్స్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన క్రీడా




ఉపాధ్యాయులను, అధ్యాపక బృందాన్ని యాజమాన్యం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయాదేవి

**- ఆలయ అధికారుల ఘన స్వాగతం**

**వేములవాడ:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ బాల మాయాదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా భీమేశ్వర వసతి గృహానికి చేరుకున్న ఆమెకు వేములవాడ ఆర్డీవో కె.ఎస్.బి. కుమారి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో జయకుమారి స్వామి, అమ్మవార్ల శేషవస్త్రాలను అందజేయగా.. ఏఈవో లక్ష్మణ్‌రావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

